డైనమిక్ జనంవాయిస్ తెలుగు దినపత్రిక
నిజం మా మాట | న్యాయం మా ధ్యేయం | ప్రజల కోసం మా ప్రయాణం

# కాలు విరిగి ఇంటివద్ద చికిత్స పొందుతున్న మల్లమ్మ.

## పరామర్శించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు.

**మరిపెడ,సెప్టెంబర్ 05(జనం వాయిస్):**
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 11వ వార్డుకు చెందిన బాష్పంగు మల్లమ్మ ప్రమాదవశాత్తు కాలు విరిగి కట్టు వేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు శనివారం ఆమె నివాసానికి వెళ్లి విషయం అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన ప్రమాదం,చేయిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.మల్లమ్మ ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసి,ధైర్యం చెప్పారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అవసరమైతే అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట 13వ వార్డు కౌన్సిలర్ గంట్ల సుజాత - మహిపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు,పోస్ట్ ఎంకన్న,బాష్పంగు లక్ష్మయ్య,పుల్లూరు ఉమ,వెంకటేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**జనం వాయిస్, మందమర్రి, సెప్టెంబర్ 5:**
మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మాంటిసోరి హైస్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పద్మశ్రీ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఎండీ. నీలోఫర్, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పోలు సుజాతలను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేశారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సొతుకు సుదర్శన్, పోలు శ్రీనివాస్, అధ్యక్షుడు పెండ్యాల గౌతమ్ చారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిదని పేర్కొన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని అక్టోబర్ 5న నిర్వహిస్తారని వివరించారు. కార్యక్రమంలో లయన్ సెక్రటరీ ఎండీ. జాకీర్, ట్రెజరర్ లయన్ బుర్ర ఆంజనేయులు, లయన్ డైరెక్టర్ కొక్కుల మధు, లయన్ తాటికొండ లూథర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# పాలకుర్తిలో సుధా టెక్నో స్కూల్లో ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుల బృందాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన అధ్యక్షుడు పోగు శ్రీనివాస్

**సెప్టెంబర్ 5 జనం వాయిస్ పాలకుర్తి:**
ఉపాధ్యాయులకు ఘన సన్మానం
పాలకుర్తి: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుధా టెక్నో స్కూల్‌లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్, నీలిమతో పాటు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న 25 మంది ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానం చేసి, వారి సేవలను అభినందించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ జోనల్ చైర్మన్ పన్నీరు సారంగపాణి కార్యదర్శి ఎల్ ఎన్ కృపాకర్ కోశాధికారి ఎల్ఎన్ చిదురాల మహేందర్ వర్రె వెంకన్న బజ్జూరి వేణుగోపాల్ రాపాక రమేష్ పబ్బ సంతోష్ పాల్గొన్నారు



# వెయ్యి రోజుల ప్రజా పాలనకు జైపూర్‌లో ఘనంగా సంబరాలు

**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 5:**
కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో శనివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు వెయ్యి బైకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై పోరాడాలని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా జీతం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలను ప్రస్తావించాలని, కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు కుంగిపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, ప్రస్తుతం ఫామ్‌హౌస్‌లో పడుకుంటున్నారని విమర్శించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, లేనిపక్షంలో రాజీనామా చేయాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మెగా కృష్ణారెడ్డికి కట్టబెట్టిన రూ.600 కోట్ల అంశంపై అసెంబ్లీలో చర్చ జరగాలని మంత్రి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఒక్క మైన్ కూడా తీసుకురాలేదని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఆర్కే ఓసీపీ మైన్‌ను తీసుకురావడం జరిగిందన్నారు. జైపూర్‌లో అదనంగా 1,200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూరులో త్వరలోనే 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధిలో చెన్నూరు నియోజకవర్గం ముందంజలో ఉందని చాణక్య రిపోర్ట్ కూడా పేర్కొందన్నారు. చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.




# తల్లిదండ్రులు ఉపాధ్యాయులైన వేళ.

## ఫిల్టర్ బెడ్ ప్రాథమిక పాఠశాలలో వినూత్నంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**జనం వాయిస్, మందమర్రి, సెప్టెంబర్ 5:**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి ఫిల్టర్ బెడ్ ప్రాథమిక పాఠశాలలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. నిత్యం వివిధ పనుల్లో బిజీగా ఉండే విద్యార్థుల తల్లిదండ్రులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సమన్వయంతో ముందుకు సాగితే విద్యార్థుల బోధన--అభ్యసన ప్రక్రియ మరింత సఫలీకృతమవుతుందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. తల్లిదండ్రులతో సత్సంబంధాలు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. రెండు రోజుల ముందుగానే ఆసక్తి ఉన్న తల్లిదండ్రుల నుంచి అభ్యర్థులను స్వీకరించి ఆరుగురిని ఎంపిక చేశారు. బబ్బెర రాజేందర్, ఎస్. మంజుల, ఎస్. రాజేశ్వరి, జి. లలిత, పి. మల్లీశ్వరి, కే. స్వర్ణలతలు ఒకరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఒకరోజు ఉపాధ్యాయులుగా పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని, విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు పడుతున్న శ్రమను గుర్తించామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను నిత్యం గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ఒకరోజు ఉపాధ్యాయులుగా సేవలందించిన తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జనగామ ఉమాదేవి, ఉపాధ్యాయులు భీంపుత్ర శ్రీనివాస్, చింతకింది లలిత, గుడివెనుక రవి, పొన్నాల మంజుల పాల్గొన్నారు.





# మరిపెడలో కాంగ్రెస్ ప్రజాపాలన 1000 రోజుల విజయోత్సవ ర్యాలీ.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెలతుంది. నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రునాయక్.

**మరిపెడ,ఆగస్టు 05:(జనం వాయిస్):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో ప్రజాపాలన 1000 రోజుల పాలనపై పట్టణంలోని ఖమ్మం,వరంగల్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ యాత్రలో ప్రభుత్వ విప్-డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్, రాష్ట్ర పరిశీలకుడు అవీజ్ ఖాన్,జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1000 రోజుల ప్రజా పాలనలో ప్రజా సంక్షేమనికై అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన మాట ప్రకారం ఆరు(గ్యారంటీలు)హామీల అమలులో ముందుకు సాగుతోందని తెలిపారు.గత పాలకుల మాదిరిగా మాటలు మాత్రమే చెప్పకుండా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టని అన్నారు.





**కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు:**
మహాలక్ష్మి:మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం.గృహజ్యోతి: ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు:రైతు భరోసా:ప్రతి ఏటా రైతులకు ఎకరాకు 12 వేల రూపాయలు,రుణమాఫీ ద్వారా రైతులకు భరోసా కల్పించింది.ఇందిరమ్మ ఇండ్లు:ఇల్లు లేని నిరుపేదలకు అన్ని సౌకర్యాలతో ఇండ్ల నిర్మాణం.చేయూత:
వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలు,దివ్యాంగులకు నెలవారీ భృతి.విద్య,ఉద్యోగాలు:పేద విద్యార్థుల కోసం సమీకృత గురుకులాలు,యువతకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ.

**ర్యాలీలో భారీగా పాల్గొన్న నాయకులు,కార్యకర్తలు**
ఈ ర్యాలీలో పురపాలక సభ్యులు జాటోతు సురేష్,మెరుగు రాము,తిరుపతి,నీలా లచ్చిరాం,రాములు,కో ఆప్షన్ సభ్యులు గుండగాని వెంకన్న,షేక్ అజీజ్, సర్పంచులు పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,తొట్టి గౌతమ్,తప్పెట్ల శ్రీనివాస్,సైదులు,రమేష్, అమృనాయక్, పట్టణ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్,కే సముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు, జిల్లా సభ్యుడు కుడితి నరసింహ రెడ్డి, తాజోద్దీన్,జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షుడు విజయ్, కొంపెల్లి సురేందర్ రెడ్డి,అఫ్జల్, గంధసిరి అంబరీష్,మహ్మద్ అప్సర్, అలువాల ఉపేందర్, గంధసిరి భిక్షపతి, దేవరశెట్టి లక్ష్మినారాయణ,నల్లు శ్రీకాంత్ రెడ్డి, ముదిరెడ్డి బుచ్చి రెడ్డి, గుండగాని వేణు,గంధసిరి సోమన్న, వేర్మరెడ్డి వెంకట్ రెడ్డి,కుడితి వెంకట్ రెడ్డి, బోడ రవి, మహేందర్, చీనా నాయక్,పడిదం రాధిక,యాకుబ్ పాషా, అనంతగిరి శ్రీను, సాయి,బుచ్చిరెడ్డి, గండి వీరభద్రం, బోడ రమేష్,రఘునందన్ రెడ్డి,సాజీద్,సయ్యద్ సర్వర్ పాషా, కారంపూడి ఉపేందర్, లక్ష్మణ్, కృష్ణమూర్తి, మేకల కృష్ణ, శంకర్, రంజిత్, లింగన్న, వీరన్న, చింతల వెంకన్న, అనంతగిరి రవి, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీర్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం

## - న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే. గోవర్ధన్.

**మహబూబాబాద్, సెప్టెంబర్ 5 (జనం వాయిస్):**
పంజాబ్‌కు చెందిన అజ్మీర్ సింగ్ సుదీర్ఘకాలం విప్లవోద్యమంలో కొనసాగి, పంజాబ్ విప్లవోద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన అలుపెరుగని విప్లవ యోధుడని, అజ్మీర్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దామని సీపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే. గోవర్ధన్ పిలుపునిచ్చారు. ఖలిస్తాన్ తీవ్రవాదానికి వ్యతిరేకంగా దృఢంగా నిలిచిన అజ్మీర్ సింగ్ వారి టార్గెట్‌కు గురయ్యారని తెలిపారు. సెప్టెంబర్ 2న మృతి చెందిన న్యూడెమోక్రసీ సీనియర్ కేంద్ర నాయకులు అజ్మీర్ సింగ్ సంతాప సభను పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బయ్యారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.



ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ.. అజ్మీర్ సింగ్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. పంజాబ్ రైతాంగ ఉద్యమంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజకీయ జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదురైనా విప్లవ రాజకీయ విధానాలకు అజ్మీర్ సింగ్ దృఢంగా కట్టుబడి పనిచేశారని గోవర్ధన్ అన్నారు. మతోన్మాదం, ఫాసిజం కోరలు చాస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా ఉద్యమాలకు అజ్మీర్ సింగ్ వంటి అనుభవజ్ఞుడైన విప్లవ యోధుడి మరణం తీరని లోటని పేర్కొన్నారు. అజ్మీర్ సింగ్ ఆశయమైన దోపిడీ లేని సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని గోవర్ధన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు గౌని ఐలయ్య, మండల వెంకన్న, నందగిరి వెంకటేశ్వర్లు, మోకాళ్ల మురళీకృష్ణ, జడ సత్యనారాయణ, ఇడంపాక శ్రీశైలం, పుల్లన్న, మైల యాకన్న, హెచ్. లింగ్యా, ఊడుగుల లింగయ్య, గుజ్జు దేవేందర్, బోనగిరి మధు, బట్టు చైతన్య, చిర్ర యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల బాక్స్

## చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫిర్యాదుల పరిశీలన

**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 5:**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్స్‌ను కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి శనివారం తెరిచి, ప్రజలు సమర్పించిన వినతులు, ఫిర్యాదులను పరిశీలించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అందజేసిన వినతులను మంత్రి పరిశీలించారు. సంబంధిత అంశాలపై అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసేందుకు వీలుగా ఫిర్యాదుల బాక్స్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతి, ఫిర్యాదును పరిశీలించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.




# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిరుపేదలకే ఇవ్వాలి: మాజీ మంత్రి ఎర్రబెల్లి.

**జనగామ జిల్లా:**
డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన నిరుపేదలను గుర్తించాలని, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల పేదలను గుర్తించి పారదర్శకంగా డ్రా పద్ధతిలో ఇళ్లను కేటాయించాలని, కాంగ్రెస్ కార్యకర్తలకు అనుకూలంగా కేటాయింపులు చేయకూడదని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వినతి పత్రం సమర్పించారు. నిరుపేదలకు న్యాయం చేయకపోతే వేలాది మందితో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, పేదల ఇళ్ల విషయంలో రాజకీయం వద్దని, అర్హులైన ప్రతి నిరుపేదకు న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి బబ్బోరు శ్రీకాంత్ గౌడ్ దేవరుప్పుల మండల బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

## ... గురువులను గౌరవించి.. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : ప్రిన్సిపాల్ ఆర్. పరుశరాములు.

**గూడూరు, సెప్టెంబర్ 5 (జనం వాయిస్):**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. పరుశరాములు మాట్లాడుతూ విద్యార్థులు గురువులను గౌరవించి, వారు బోధించే పాఠాలను శ్రద్ధగా నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. చదువుతోపాటు విద్యార్థులు మంచి సంస్కారం, క్రమశిక్షణను పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం అధ్యాపక బృందం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల ప్రాధాన్యత, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో గురువుల పాత్రను వివరించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు అధ్యాపకులను ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మహబూబాబాద్, సెప్టెంబర్ 5 (జనం వాయిస్):**
మహబూబాబాద్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం) రిజిస్ట్రేషన్ నం.1214/92 నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా బానోత్ శంకర్, కార్యదర్శిగా జి. కోటేశ్వరరావు, కోశాధికారిగా భూక్య సర్వన్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా ఆకుల రాజు, ఉపాధ్యక్షులుగా వి. వెంకన్న, భూక్య రాము బాధ్యతలు చేపట్టారు. అలాగే ముఖ్య సలహాదారుగా షేక్ యూసుఫ్ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా నల్ల నరసయ్య, రామచంద్రు, బి. వెంకన్న, బి. సురేష్, యాకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సంఘం నాయకులు తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి.

## ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ.




**మరిపెడ,సెప్టెంబర్ 05(జనం వాయిస్):**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ పిలుపునిచ్చారు.శనివారం మరిపెడ బంగ్లా కార్గిల్ సెంటర్‌లో ఏఐటీయూసీ కార్మికులతో కలిసి ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఎండి అబ్దుల్ రషీద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను,సంక్షేమాన్ని దెబ్బతీసే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తోందని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కార్మిక హక్కులను నిర్వీర్యం చేయడం, నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం వంటి చర్యలతో సామాన్య ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని అన్నారు.కార్మికులు,రైతులు,కూలీలు,సామాన్య ప్రజల సమస్యలపై ఐక్య పోరాటాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఏఐటీయూసీ నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 6,2026న కరీంనగర్ జిల్లాలోని జ్యోతిరావు పూలే సర్కస్ గ్రౌండ్‌లో సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభతో ప్రారంభం కానున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జాతీయ నాయకులు కామ్రేడ్ అమర్‌జీత్ కౌర్,ఎండి యూసుఫ్,అలాగే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, కామ్రేడ్ ఎస్.బాలరాజు, కామ్రేడ్ వి.ఎస్.బోస్, కామ్రేడ్ ఎం.నరసింహ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు ఏ.నారాయణ, ఎస్.వెంకటేష్, కే.వెంకన్న, ఎన్.వెంకన్న, పి.హనుమంతు, ఎం.నరసయ్య, టీ.లింగయ్య, డీ.నర్సయ్య, జి.మంగీలాల్, వీపునయ్య, జి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం.

# బాల్య వివాహాలకు చరమగీతం పాడాలి

**మహబూబాబాద్ /జనం వాయిస్:**
బాల్య వివాహాలకు వ్యతిరేకంగా 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్'(జె ఆర్ సి) నేతృత్వంలోని ప్రచారాన్ని ఐక్యరాజ్యసమితి చారిత్రాత్మక గ్లోబల్ డే ప్రకటనతో గుర్తించింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయి ఉద్యమాన్ని నడిపిస్తున్న ., షేర్ ఎన్జీవో– జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్'(జె ఆర్ సి) సెప్టెంబర్ 5వ తేదీని 'బాల్య దశలో జరిగే బలవంతపు వివాహాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం'గా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతించింది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు, యంత్రాంగాలతో కలిసి పనిచేస్తున్న భారతదేశపు అతిపెద్ద స్వచ్ఛంద సంస్థల జె ఆర్ సి నెట్‌వర్క్ అయిన 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' (జె ఆర్ సి) యొక్క అసాధారణ కృషికి ఈ ప్రకటన ఒక అంతర్జాతీయ గుర్తింపు అని ఆ సంస్థ పేర్కొంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఒక ప్రత్యేక అంతర్జాతీయ దినోత్సవాన్ని ప్రకటించాలని ఏళ్ల తరబడి కృషి చేస్తున్న జె ఆర్ సి కి ... షేర్ ఎన్జీవో ఒక భాగస్వామిగా ఉంది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ, .షేర్ ఎన్జీవో డైరెక్టర్ గోపాల్ రెడ్డి అన్నారు: "భారతదేశం నుండి వినిపించిన గళం నేడు ఒక ప్రపంచ స్థాయి సంకల్పంగా మారింది. మన కృషికి అంతర్జాతీయ గుర్తింపు లభించడం ఎంతో గర్వకారణం. బాల్య వివాహాల నిర్మూలన కోసం ఒక అంతర్జాతీయ దినాన్ని పాటించేందుకు ఐక్యరాజ్యసమితి నవంబర్ 27వ తేదీని ఎంపిక చేసుకోవడం కూడా భారతదేశానికి ఎంతో గర్వకారణమైన విషయం. సరిగ్గా ఇదే రోజున (2024లో), భారత ప్రభుత్వం జె ఆర్ సి భాగస్వాములతో కలిసి 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' (బాల్య వివాహ రహిత భారత్) ప్రచారాన్ని ప్రారంభించింది. అయితే, ఇది కేవలం సంబరాలు చేసుకుని ఆగిపోయే సమయం కాదు." ఈ ప్రపంచవ్యాప్త నిబద్ధతను క్షేత్రస్థాయిలో ఆచరణలోకి తీసుకురావడమే ఇప్పుడున్న అసలైన సవాలు అని వారు పేర్కొన్నారు. "మా జిల్లాలోని ఏదో ఒక గ్రామంలో కనీసం ఒక్క బిడ్డ అయినా బాల్య వివాహ ముప్పులో ఉన్నంత కాలం, మా పోరాటం అసంపూర్ణంగానే ఉంటుంది. కేవలం చట్టాల ద్వారా మాత్రమే బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టలేమని మాకు తెలుసు. అందుకే మేము పాఠశాలలు, పంచాయతీలు మరియు గ్రామాల్లో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలను చేపట్టాము. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేసేలా ప్రజలను ప్రోత్సహించాము, బాల్య వివాహ ముప్పు ఉన్న ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానించాము, అలాగే బడి



మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా కృషి చేశాము." ... షేర్ సంస్థ చట్టపరమైన చర్యల ద్వారా .. మహబూబాబాద్ జిల్లాలో సుమారు 189 బాల్య వివాహాలను అడ్డుకుంది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) వ్యవస్థాపకుడు భువన్ రిభు, బాల్య వివాహాలను అంతం చేయడానికి ఒక ప్రత్యేక ప్రపంచ దినోత్సవం కోసం అంతర్జాతీయ పిలుపును ప్రారంభించారు. మార్చి 2026లో, ఐక్యరాజ్యసమితిలో తన ప్రసంగంలో, ఆఫ్రికా దేశమైన సియెర్రా లియోన్ ప్రథమ మహిళ డాక్టర్ ఫాతిమా మాదా బయోతో సహా అంతర్జాతీయ నాయకుల సమక్షంలో, భువన్ రిభు ఐక్యరాజ్యసమితి తీర్మానం కోసం చేసిన పిలుపును పునరుద్ఘాటించారు. ఆమె కూడా ఈ చొరవకు మద్దతు తెలిపారు. తదనంతరం, భారతదేశంతో సహా సుమారు 67 దేశాల మద్దతుతో సియెర్రా లియోన్, బాల్య వివాహాలను అంతం చేయడానికి అంకితమైన ప్రపంచ దినోత్సవంగా నవంబర్ 27ని ప్రకటించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి ఒక తీర్మానాన్ని సమర్పించడం ద్వారా ఈ ప్రయత్నానికి నాయకత్వం వహించింది. సెప్టెంబర్ 4న, ఐక్యరాజ్యసమితి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. జె ఆర్ సి అనేది పిల్లల రక్షణకు సంబంధించిన ప్రపంచంలోని అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకటి. తన 'బాల్య వివాహ రహిత ప్రపంచం' చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ వరల్డ్ ప్రచారంలో భాగంగా, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఒక ప్రపంచవ్యాప్త ఉద్యమాన్ని నిర్మించడానికి జె ఆర్ సి కృషి చేస్తోంది. భారతదేశంలో, జె ఆర్ సి భాగస్వామ్య సంస్థలు అనేక రాష్ట్రాలు, 782 జిల్లాలలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ, ఈ ప్రచారాన్ని దేశవ్యాప్తంగా ఉన్న వివిధ వర్గాలకు మరియు దుర్బల సమూహాలకు తీసుకువెళుతున్నాయి. బాల్య వివాహాలను నిరోధించేందుకు, జె ఆర్ సి భాగస్వామ్య సంస్థలు ప్రభుత్వం, చట్ట అమలు సంస్థలతో కలిసి స్థానిక సమాజాలు,



పాఠశాలలు, పంచాయతీలు, గిరిజన, అట్టడుగు వర్గాలు, మహిళలు, పోలీసు సిబ్బంది, మత పెద్దలు, రాజకీయ ప్రతినిధులను సమీకరించాయి. జె ఆర్ సి తెలిపిన వివరాల ప్రకారం, ఈ సమిష్టి కృషి ఫలితంగా భారతదేశంలో 5,50,000కు పైగా బాల్య వివాహాలను నివారించడం మరియు లక్షలాది మందితో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞలు చేయించడం సాధ్యమైంది. తాజా జాతీయ గణాంకాలు కూడా బాల్య వివాహాల తగ్గుదలను సూచిస్తున్నాయి. 2019–21 నాటి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, 20–24 ఏళ్ల వయస్సు గల మహిళల్లో 23.3% మందికి 18 ఏళ్లు నిండకముందే వివాహం జరిగింది; కాగా, ఎన్ఎఫ్హెచ్ఎస్–6 (2023–24)లో ఈ శాతం 20.1%గా నమోదైంది. 2026 నాటికి బాల్య వివాహాల రేటును 10% తగ్గించాలని భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో కొనసాగుతున్న ప్రయత్నాల ఫలితంగా, 2026 చివరి నాటికి భారతదేశంలో బాల్య వివాహాల రేటు 15% కంటే తక్కువకు పడిపోతుందని అంచనా. 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే ప్రపంచవ్యాప్త సంకల్పం, 'సుస్థిర అభివృద్ధి లక్ష్యం 5' (లింగ సమానత్వం)లోని 'లక్ష్యం 5.3'కి అనుగుణంగా ఉంది; ఈ లక్ష్యం బాల్య వివాహాలు, చిన్న వయసులో జరిగే వివాహాలు మరియు బలవంతపు వివాహాలతో సహా అన్ని హానికరమైన ఆచారాలను నిర్మూలించాలని పిలుపునిస్తుంది.

# 1000 రోజుల ప్రజా పాలనకు విజయోత్సవం

**... సంక్షేమం--అభివృద్ధితో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి**
**... మహబూబాబాద్‌లో డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ.**







**మహబూబాబాద్, సెప్టెంబర్ 5 (జనం వాయిస్):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం విజయోత్సవ బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యార్థులకు వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, విద్య, వైద్యం, సాగునీరు తదితర రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. 1000 రోజుల పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే విజయోత్సవ బైక్ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని ఉమా మురళి నాయక్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి, సంక్షేమంతో తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మి గౌడ్, గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ నాయక్, మహబూబాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాస్, నెల్లికుదురు మండల పార్టీ అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడు బైరు అశోక్ గౌడ్‌తో పాటు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పూర్ణచందర్ తండ్రి మృతికి సంతాపం

**కురవి, సెప్టెంబర్ 5 (జనం వాయిస్):**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బైరవపల్లికి చెందిన కురవి మండల సీనియర్ జర్నలిస్ట్, టియుడబ్ల్యూజె (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పూర్ణచందర్ తండ్రి అనుగోజు కోటయ్య మృతిచెందడంతో పలువురు నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కోటయ్య మృతదేహాన్ని సందర్శించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మహబూబాబాద్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బజ్జూరి పిచ్చిరెడ్డి, టియుడబ్ల్యూజె (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్ట్ పూర్ణచందర్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కోటయ్య కుటుంబానికి తమ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పాలకుర్తి మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య కుమార్తె ఆకస్మిక మృతి పట్ల ఉపాధ్యాయ సంఘాల సంతాపం

**సెప్టెంబర్ 5 జనం వాయిస్ పాలకుర్తి:**
పాలకుర్తి మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్పోతుగంటి నర్సయ్య కుమార్తె ఆకస్మికంగా మృతి చెందడం పట్ల పాలకుర్తి మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు నర్సయ్య కలిసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నివాళులు అర్పించారు. ఈ విషాద సమయంలో నర్సయ్య వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో DTF నాయకులు శ్రీనివాస్, సూర్యప్రకాష్, TPTF నుండి ఐ. వెంకటేశ్వర్లు, ఈ. అశోక్,శేషగిరి s eÚ PRTU-TS నుండి శ్రీనివాస్, రామానుజం, UTF నుండి V. బాబయ్య, జ.ఎ. రమేష్, GHHMA నుండి K. వెంకటేశం, CPS EA నుండి దీ. ఉప్పలయ్యతో పాటు జిల్లా నాయకులు షరీఫ్ మరియు పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని నర్సయ్య గారిని పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో నర్సయ్య గారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రార్థించారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మహబూబాబాద్, సెప్టెంబర్ 5 (జనం వాయిస్):**
మహబూబాబాద్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం) రిజిస్ట్రేషన్ నం.1214/92 నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా బానోత్ శంకర్, కార్యదర్శిగా జి. కోటేశ్వరరావు, కోశాధికారిగా భూక్య సర్వన్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా ఆకుల రాజు, ఉపాధ్యక్షులుగా వి. వెంకన్న, భూక్య రాము బాధ్యతలు చేపట్టారు. అలాగే ముఖ్య సలహాదారుగా షేక్ యూసుఫ్ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా నల్ల నరసయ్య, రామచంద్రు, బి. వెంకన్న, బి. సురేష్, యాకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సంఘం నాయకులు తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.



## గణేష్ ఉత్సవాల నిర్వహణలో పారదర్శకత పాటించాలి

### రిజిస్టర్డ్ కమిటీ ఆధ్వర్యంలోనే ఉత్సవాలు నిర్వహించాలి.



**జనం వాయిస్, మందమర్రి, సెప్టెంబర్ 5:**
మందమర్రి పట్టణంలోని ప్రాణహిత కాలనీలో గణేష్ ఉత్సవాలను సొసైటీగా రిజిస్ట్రేషన్ చేసుకున్న అధికారిక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి అధ్యక్షుడు మంద వేణుగోపాల్ రెడ్డి కోరారు. ప్రాణహిత కాలనీలో తమ మండలి ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అయితే ఉత్సవాలకు సంబంధించిన ఆదాయ, వ్యయాల విషయంలో పారదర్శకత కోసం ఈ ఏడాది మండలిని సొసైటీగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు. మండలి సొసైటీ రిజిస్ట్రేషన్ నంబర్ 215/2026 అని తెలిపారు. రిజిస్ట్రేషన్ నిబంధనల ప్రకారం ప్రాణహిత కాలనీలో నిర్వహించే గణేష్ ఉత్సవాలను అధికారికంగా ఏర్పాటైన కమిటీ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఉత్సవాల సందర్భంగా వచ్చిన ఆదాయం, చేసిన ఖర్చుల పూర్తి వివరాలను చందాదారుల ముందు పారదర్శకంగా వెల్లడించాలని, మిగిలిన మొత్తాన్ని కూడా లెక్కలతో సహా ప్రకటించాలని కోరారు. అధికారికంగా ఎలాంటి చట్టపరమైన హక్కు లేకుండా గణేష్ ఉత్సవాల పేరుతో ఎవరైనా చందాలు వసూలు చేస్తే, వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంద వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## సూధనపల్లి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కురవి, సెప్టెంబర్ 5 (జనం వాయిస్):**
మండలంలోని సూధనపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్) ధరావత్ వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలను అందించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్, ఎం.డి. అంజద్ పాషా, గాండ్ల బాలరాజు, బి. సరోజ, వి. శుభ, కే. సారంగం, ఏ. ప్రగతి, ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ రేఖ మాధవి, ఆయా నీలం వాసవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్లమశెట్టి ధనమ్మ, కమిటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో 7న ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడలు

### ... ఖో–ఖో, కబడ్డీ, వాలీబాల్‌లో విద్యార్థుల ఎంపికలు



**కురవి, సెప్టెంబర్ 5 (జనం వాయిస్):**
సిరోల్(కురవి ఉమ్మడి) మండలంలోని చింతపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో ఈనెల 7వ తేదీ సోమవారం 70వ ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ హెచ్ఎం బి. శంకర్, ఎస్.ఎ (ఫిజికల్ డైరెక్టర్) బి. జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులను క్రీడా పోటీల్లో పాల్గొనేలా సహకరించాలని కోరారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా జనన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని వెంట తీసుకురావాలని సూచించారు. యు/14 (బాలురు, బాలికలు), యు/17 (బాలురు, బాలికలు) విభాగాల్లో ఖో–ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో ప్రతిభ ఆధారంగా ఎంపికలు నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. మండలంలోని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా ప్రతిభను చాటాలని నిర్వాహకులు కోరారు.

దైనిక్ జనం వాయిస్ తెలుగు దినపత్రిక

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి..!

## ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్, దండి లక్ష్మి



**జనం వాయిస్.హుస్నాబాద్ సెప్టెంబర్ 5:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 3, 13, 16వ వార్డుల్లో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు ప్రజలకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆమె కోరారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రజలు భాగస్వాములు కావాలని,అదేవిధంగా పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండ రజిత, బొల్లి శ్రీనివాస్, వైద్యం కిరణ్ ప్రసాద్, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, మున్సిపల్ అధికారులు, మెప్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నవభారత్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..!



**జనం వాయిస్, హుస్నాబాద్, సెప్టెంబర్ 05:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గంగరవేణి రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కరస్పాండెంట్ రవి ని ఉపాధ్యాయులు విద్యార్థులు శాలువాతో సత్కరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇండిగో పైలెట్ గా ఎంపికైన మనోజ్ నాయక్..!

## పైలట్ మనోజ్ నాయక్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన గిరిజన నాయకులు.



**జనం వాయిస్, హుస్నాబాద్, సెప్టెంబర్ 5:** చిన్నప్పటినుండి పైలట్ గా మారాలని కోరికను నిజం చేసుకొని ఇండిగో పైలట్ కు ఎంపికైన మనోజ్ నాయక్ కు అభినందనలు వెలువెత్తుతున్నాయి.హుస్నాబాద్ మండలం బల్లు నాయక్ తండ గ్రామ పంచాయతీకి చెందిన లావుద్య బిక్షపతి గాయత్రిల కుమారుడు లావుద్య మనోజ్ నాయక్ చిన్నప్పటి నుండి పైలట్ కావాలనే బలమైన కోరిక ఉండేది.ఆ కోరికను నిజం చేసుకోవాలని పట్టుదలతో చదివి శిక్షణ పొంది ఇండిగో పైలెట్ గా ఎంపిక కావడం జరిగింది.మామూలు గిరిజన తండాకు చెందిన మనోజ్ నాయక్ తల్లిదండ్రులు వృత్తిరీత్యా ఉపాధ్యాయులు గిరిజన తండా నుంచి ఆకాశపు అంచుల దాకా ఎగిరి కలను నిజం చేసుకున్న పైలెట్ కు హుస్నాబాద్ నియోజకవర్గ గిరిజన నాయకులు అభినందనలు తెలిపారు.ఇంటర్మీడియట్ చదివిన తర్వాత ఎన్నో కష్టాలను అధిగమించి పైలట్ గా శిక్షణ పొంది తర్వాత హుస్నాబాద్ ప్రాంతం నుంచి ఒక గిరిజన బిడ్డ పైలెట్ గా మారడం పట్ల మాకు ఎంతో సంతోషంగా ఉందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# అవసరంలో ఉన్న వారికి అండగా ఆలయ ఫౌండేషన్

## జైరాంకు వీల్‌చైర్ అందజేత



**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 5:** పి. నరహరి, ఐఏఎస్ మార్గదర్శకత్వంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా బి–జోన్ అశోకనగర్‌కు చెందిన జైరాంకు ఫౌండేషన్ తరఫున వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈఓ తీట్ల రమేష్, డిప్యూటీ సీఈఓ కీర్తి నాగార్జున, కన్నం తిరుపతి, జీవన్, మహేష్, కార్తిక్ పాల్గొన్నారు. అవసరంలో ఉన్న వారికి అండగా నిలిచి, వారి జీవితాల్లో సౌలభ్యం కల్పించడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. "సేవే పరమ ధర్మం" స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

# మరిపెడలో ఘనంగా గంట్ల గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**మరిపెడ,సెప్టెంబర్ 05(జనం వాయిస్).** మరిపెడ మున్సిపాలిటీకి చెందిన గంట్ల గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయన నివాసంలో అభిమానులు,అనుచరులు,పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి,మెరుగు రాము,పలువురు వార్డు కౌన్సిలర్లు,స్థానిక నాయకులు,యువకులు,అభిమానులు తదితరులు పాల్గొని గౌతమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకకు వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు ఉపాధ్యాయులే దిక్సూచి

- .ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం
- .సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం.
- .ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులే మార్గదర్శకులు
- .విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసేది గురువులే
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అభినందనలు.



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 5, (జనం వాయిస్ ):** గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని శేరి గూడ సమీపంలో శ్రీ ఇందు కాలేజ్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హాజరై, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందజేశారు. అనంతరంఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలనే కాకుండా జ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను బోధిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అమూల్యమైనవని వారు కొనియాడారు. ఒక విద్యార్థి విజయానికి వెనుక తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల కృషి కూడా ఎంతో ఉంటుందని అన్నారు."గురువు చూపించే మార్గం విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేస్తుంది. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను భుజాన వేసుకుని పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది" ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏసీఎల్బీ కిరణ్మయి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఉపాధ్యాయులు, సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కురవి ప్రభుత్వ భూములు ఎవరి స్వాధీనంలో..?

- ... 275 ఎకరాల 22 గుంటలపై స్పష్టతేదీ?
- ... అబాది భూమి 43 ఎకరాల 09 గుంటలు.
- ... సర్వే నంబర్ల వారీగా వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్.

**కురవి, సెప్టెంబర్ 5 (జనం వాయిస్) :** మహబూబాబాద్ జిల్లా కురవి గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూముల వివరాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రికార్డుల ప్రకారం గ్రామ పరిధిలో మొత్తం 275 ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నట్లు పేర్కొంటుండగా, అందులో అబాది (జనావాస) భూమి 43 ఎకరాల 09 గుంటలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ అబాది భూమి ప్రస్తుతం ఎవరి స్వాధీనంలో ఉంది? ఏ మేరకు ప్రభుత్వ ఆధీనంలో ఉంది? ఎక్కడైనా ఆక్రమణలు ఉన్నాయా? అనే అంశాలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

### సర్వే నంబర్ల వారీగా వివరాలు వెల్లడించాలి

ప్రభుత్వ భూములకు సంబంధించిన సర్వే నంబర్, ఉప సర్వే నంబర్, విస్తీర్ణం, భూమి స్వభావం, ప్రభుత్వ భూమిగా నమోదైన రికార్డు, ప్రస్తుత వినియోగం, ఆక్రమణ పరిస్థితి తదితర వివరాలను అధికారులు బహిరంగపరచాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా అబాది భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో ఉన్న వివరాలు, క్షేత్రస్థాయిలో



దైనిక్ జనం వాయిస్ RNI NO:TGTEL/26/A0383 తెలుగు దినపత్రిక WWW.JANAMVOICE.COM

epaper.janamvoice.com | Date: 05 Sep, 2026 | Page: 2

ప్రభుత్వ భూములు కాపాడేదెవరు..?

- కబ్జా కోరల్లో కురవి గ్రామ రెవిన్యూ ప్రభుత్వ భూములు.
- చేతులు మారుతున్న విలువైన ఆస్తులు!.
- రెవిన్యూ అధికారుల 'దాగుడు మూతలు'!.
- కురవిలో మొత్తం 275 ఎకరాల 22 గుంటల విలువైన ప్రభుత్వ భూములను రెవిన్యూ అధికారులు ఎందుకు దాస్తున్నారు?.
- ప్రభుత్వ భూములకు ప్రైవేట్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ల ఆరోపణలు.
- జిల్లా కలెక్టర్ లెక్క తేల్చాల్సిందే..! విచారణకు ప్రజల డిమాండ్.

275 : 22 ఏకరాల ప్రభుత్వ భూములు కబ్జా..?

KURAVI కురవి

కురవి, సెప్టెంబర్ 4 (జనం వాయిస్):

సర్వే నెం: 177 వివాదం.. దళిత నాయకుల ఆరోపణలు

సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం.. సమగ్ర విచారణకు డిమాండ్

ప్రభుత్వ భవనాలకు స్థలం లేదు.. కానీ 275 ఎకరాల భూమి ఎటు పోయింది?

వివాదాస్పద అంశం... విచారణకు డిమాండ్

జిల్లా కలెక్టర్ లెక్క తేల్చాల్సిందే..!

epaper.janamvoice.com | 05 Sep, 2026 | Page: 2 | Clip ID: C-971882
For more details, visit epaper.janamvoice.com

ఉన్న పరిస్థితులు ఒకేలా ఉన్నాయా? లేదా? అనే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

### రికార్డులు--క్షేత్రస్థాయి పరిస్థితులపై సమన్వయ పరిశీలన

భూములపై వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు పహాణీ, అడంగల్, ఆర్ఓఆర్, సెత్‌వార్, ఎఫ్ఎమ్‌బీ, టిప్పన్, కాసరా పహాణి ప్రభుత్వ భూముల రిజిస్టర్లు వంటి సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించడంతో పాటు, అవసరమైతే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని కోరుతున్నారు. అదేవిధంగా సంబంధిత భూములపై రిజిస్ట్రేషన్ శాఖలో నమోదైన పత్రాలు కూడా పరిశీలించి, రెవెన్యూ రికార్డులతో వాటిని సరిపోల్చాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తుల పేర్లపై రిజిస్ట్రేషన్ అయిందా? ఏదైనా పట్టా, హక్కు పత్రం ఆధారంగా స్వాధీనం మారిందా? లేక రికార్డుల్లో ఒక విధంగా ఉండి క్షేత్రస్థాయిలో మరో విధంగా ఉందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాలని కోరుతున్నారు.

### ప్రభుత్వ భూముల రక్షణపై నిబంధనలు అమలు చేయాలి

ప్రభుత్వ భూములు అనధికారిక ఆక్రమణకు గురికాకుండా సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉంది. తెలంగాణ భూ ఆక్రమణ నిరోధక చట్టం, 1905 ప్రకారం ప్రభుత్వ భూమిపై అనధికారిక ఆక్రమణ ఉంటే సంబంధిత అధికారులకు చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం ఉంది. అలాగే తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం, 2020 పరిధిలో భూముల హక్కులు, రికార్డుల నిర్వహణకు సంబంధించిన అంశాలను కూడా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

### సమగ్ర సర్వేతో వాస్తవాలు వెలుగులోకి..

అందువల్ల కురవి గ్రామ రెవెన్యూ పరిధిలోని మొత్తం ప్రభుత్వ భూములను సర్వే నంబర్ల వారీగా గుర్తించి, జీపీఎస్, క్షేత్రస్థాయి సర్వేతో హద్దులు నిర్ధారించి, ప్రతి భూమికి సంబంధించిన ప్రస్తుత స్థితిని ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. రెవెన్యూ రికార్డులు.., రిజిస్ట్రేషన్ పత్రాలు.., క్షేత్రస్థాయి పరిస్థితులను సమన్వయం చేసి సమగ్ర విచారణ నిర్వహిస్తే ప్రభుత్వ భూములపై నెలకొన్న అనుమానాలకు తెరపడటంతో పాటు, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రభుత్వ భూముల వివరాలను పారదర్శకంగా బహిరంగపరచి, ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# తాగునీటి సరఫరాలో అప్రమత్తత అవసరం.

- పంపుల పనితీరుపై ఆరా.
- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్.. అధికారులకు స్పష్టమైన ఆదేశాలు.





**జనం వాయిస్, శాయంపేట, సెప్టెంబరు 5:** మిషన్ భగీరథ ద్వారా వచ్చే ముడి నీటిని శుద్ధీకరణ ప్రక్రియలోకి తీసుకెళ్లి, వివిధ దశల్లో శుద్ధి చేసి, అవసరమైన స్థాయిలో క్లోరినేషన్ అనంతరం స్వచ్ఛమైన తాగునీటిని గ్రామాలకు పంపింగ్ చేస్తారు. ఈ ప్రక్రియలో ఎక్కడా లోపం తలెత్తకుండా ప్లాంట్‌లోని పరికరాలు, పంపుల పనితీరు, నీటి శుద్ధీకరణ, క్లోరినేషన్ వ్యవస్థలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ శనివారం శాయంపేట మండలం జోగంపల్లిలోని మిషన్ భగీరథ పంప్‌హౌస్, తాగునీటి శుద్ధీకరణ ప్లాంట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

### 24 గ్రామాలకు.. 5.35 ఎంఎల్‌డీ

మండలంలోని 24 గ్రామాలకు ప్రస్తుతం రోజుకు సుమారు 5.35 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్లాంట్‌లోకి ముడి నీరు ఎక్కడి నుంచి వస్తోంది.. శుద్ధీకరణ ప్రక్రియ ఎలా కొనసాగుతోంది.. క్లోరినేషన్ ఎలా చేస్తున్నారు.. పంపింగ్ ద్వారా గ్రామాలకు నీరు ఎలా చేరుతోంది.. తదితర అంశాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్‌లోని పరికరాలు, నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించారు.

### పంపులు నిలిచిపోతే ప్రత్యామ్నాయం ఏంటి?

నీటి సరఫరాకు ఏర్పాటు చేసిన అన్ని పంపులు సక్రమంగా పనిచేస్తున్నాయా? సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే వినియోగించేందుకు అదనపు పంపులు, ప్రత్యామ్నాయ పరికరాలు సిద్ధంగా ఉన్నాయా? అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. నీటి సరఫరాలో చిన్న అంతరాయం కూడా గ్రామాల ప్రజలపై ప్రభావం చూపకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. సరఫరా వ్యవస్థలో లోపాలు తలెత్తితే వెంటనే గుర్తించి పరిష్కరించాలని స్పష్టం చేశారు.ప్రజలకు సురక్షితమైన తాగునీరు నిరంతరాయంగా అందేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని చాహత్ బాజ్‌పాయ్ సూచించారు. ప్రత్యామ్నాయ నీటి వనరులు, అదనపు పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో మిషన్ భగీరథ ఇంట్రా ఆర్డబ్ల్యూఎస్ ఈఈ గాయత్రి, వాటర్ గ్రిడ్ ఈఈ సురేందర్, డీఈలు చైతన్య, మధు, ఏఈలు రజిత, నాగరాజు, సాగునీటిపారుదల శాఖ ఈఈ సునీత,తహసీల్దార్ ఆర్.ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో ఫణిచంద్ర పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## జిల్లాకే ఆదర్శంగా ఎంపీపీఎస్ ఉపాధ్యాయుల సేవలు



**జనం వాయిస్, మందమర్రి, సెప్టెంబర్ 05:** వినూత్న ఆలోచనలు, నూతన బోధనా పద్ధతులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ మందమర్రి ఫిల్టర్‌బెడ్ సమీపంలోని ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నారని మంచిర్యాల హైటెక్ సిటీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజు పటేల్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాల ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం జనగామ ఉమాదేవి, ఉపాధ్యాయులు గుడి వెనుక రవి, చింతకింది లలిత, పొన్నాల మంజుల, భీమపుత్ర శ్రీనివాస్‌లకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. తల్లిదండ్రులను ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి విద్యార్థులకు పాఠాలు బోధించడం పాఠశాల ఉపాధ్యాయుల సృజనాత్మకతకు నిదర్శనమన్నారు. ఉపాధ్యాయుడు భీమపుత్ర శ్రీనివాస్ మానవ శరీర అవయవాల పనితీరును వినూత్నంగా బోధించిన తీరు ప్రశంసనీయమన్నారు. ప్రస్తుతం పాఠశాలలో 176 మంది విద్యార్థులు చదువుతుండటం ప్రభుత్వ పాఠశాలలపై పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ సీహెచ్ రామయ్య, ప్రోగ్రాం చైర్‌పర్సన్ ఇడిదినేని తిరుపతి, క్యాబినెట్ సభ్యులు హనుమంతరావు, పోచమల్ల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా సమష్టి కృషి

## మందమర్రి గురుకులంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.. ప్రిన్సిపాల్ ప్రేమరాణికి ఘన సన్మానం

**జనం వాయిస్, మందమర్రి, సెప్టెంబర్ 5:** మందమర్రి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ ప్రేమరాణిని పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేరెంట్స్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేశారు. విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తల్లిదండ్రుల కమిటీ చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు కొండ సతీష్, వైస్ ప్రెసిడెంట్ రఘు, ట్రెజరర్ శ్రీనివాస్, అడ్వైజర్ నరేష్, సభ్యులు రాజ్‌కుమార్, శ్యామ్, జిల్లా పేరెంట్స్ కమిటీ సభ్యులు చిరంజీవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మరిపెడలో కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టికొట్టు వేడుకలు.

## ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి.



**మరిపెడ,ఆగస్టు 16(జనం వాయిస్):** మరిపెడ పట్టణంలోని గడి ఆవరణలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉట్టికొట్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాకుల దేవస్థానం పర్యవేక్షణలో, మరిపెడ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి,గంట్ల గౌతమ్ రెడ్డి,జాటోతు సురేష్,మెరుగు రాము,పానుగోతు రాములు,బోడ భాస్కర్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ టౌన్ మాజీ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,గంట్ల సుధాకర్ రెడ్డి,ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, అలువాల ఉపేందర్ ప్రజాపతి, గుగులోత్ లచ్చిరాం, వెర్మరెడ్డి వెంకట్ రెడ్డి,కుడితి వెంకట్ రెడ్డి,దేవరశెట్టి కృష్ణమూర్తి,ఉమేష్,గుండగాని నరేష్,గంధసిరి రాములు, మదనయ్య, సోమన్న, వీరబాబు, ఏడెల్లి శివ, పవన్,శంకర్, యాదగిరి, ఆలయ అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల లక్ష్మణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధిత కుటుంబాలకు CMRF ఆపన్నహస్తం

## 286 మంది లబ్ధిదారులకు రూ.1.05 కోట్లకు పైగా చెక్కుల పంపిణీ

**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 5:** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) అండగా నిలుస్తోందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచిర్యాల, నస్పూర్ ప్రాంతాలతో పాటు హాజీపూర్ మండలానికి చెందిన 286 మంది లబ్ధిదారులకు రూ.1,05,47,100 విలువైన జవీ=ఖీ చెక్కులను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు జవీ=ఖీ ఆర్థికంగా ఎంతో ఊరటనిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, కార్పొరేటర్ తూముల నరేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, వైస్ చైర్మన్ జాలే రాయలింగు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

